ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన


నాతవరం: ములగపూడిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేగణేష్, ప్రజాప్రతినిధులు


దేవరాపల్లి: తెనుగుపూడిలో జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సత్యం, బూరె బాబూరావు


కె.కోటపాడు: సచివాలయం వద్ద సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న అనురాధ, జగన్‌మోహన్

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలి
- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్
- గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే... సందడి

చోడవరం: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదేశించారు. 'వై ఏపీ నీడ్స్ జగన్'లో భాగంగా చోడవరం సచివాలయం-1 వద్ద అధికారులు, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ఎందుకు రావాలో ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో శ్యామ్‌సుందర్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి దన్నిన వెంకట్రావు, శానాపతి సత్యారావు, ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నారాయణరావు, పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్ పాల్గొన్నారు.

నర్సీపట్నం/నాతవరం: ప్రజల వద్దకే పాలన లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి ఒకటో సచివాలయం, నాతవరం మండలం ఎం.బెన్నవరం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలిచ్చి 60 కూడా నెరవేర్చలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చిన దమ్ము ఉన్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పెదబొడ్డేపల్లి సచివాలయం పరిధిలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు నాలుగున్నరేళ్లలో రూ.16 కోట్లు ఖర్చు చేశామన్నారు. చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, ఎంఎల్‌వో సుర్ల చంద్రశేఖర్, పార్టీ నాయకులు బేతిరెడ్డి విజయ్, చీటిల రాము పాల్గొన్నారు. నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ అధ్యక్షుడు సుర్ల సత్యానారాయ, వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, మండల సచివాలయాల కన్వీనర్ శానాపతి వెంకటరత్నం, యూత్ నాయకులు దన్నిన నానాజీ, నాయకులు మావూరి రాజారావు, రమణ పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ

నాతవరం మండలం ములగపూడిలో రూ.10 లక్షలతో చేపట్టే సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. గ్రామ సమస్యలను పార్టీ సీనియర్ నాయకుడు ఇట్టంశెట్టి గోవిందరావు, సర్పంచ్ మార్తి నాగమణి, ఎంపీటీసీ సభ్యుడు తమరాన లోవ కృష్ణ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డి.యర్రవరంలో అభివృద్ధి పనులకు సంబంధించి పైలాన్‌ను ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ప్రారంభించారు. జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, ఎంపీడీవో హనుమంతరావు, వైస్ ఎంపీపీ మైనం నాగగోపి, పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు శిరుసుపల్లి నర్సింగరావు, పైల పోతురాజు, సీనియర్ నేత కరక అప్పలరాజు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొర్లె వరహాలబాబు, ఏఎంసీ డైరెక్టరు అడిగర్ల నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు ఇనపసప్పల పుష్ప, పార్టీ జిల్లా కార్యదర్శులు సబ్బవరపు వెంకునాయుడు, ఉలబాల శ్రీను పాల్గొన్నారు.

కె.కోటపాడు: కె.సంతపాలెంలో సంక్షేమ లబ్ధిని వివరించే బోర్డును, పార్టీ జెండాలను వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ ఆవిష్కరించారు. సూదివలస, పాతవలస, గొట్లాం గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని, అభివృద్ధి పనులను వివరించారు. ఈవోపీఆర్డీ ప్రసాద్, సర్పంచ్‌లు చల్లా మంగ, ఆదిరెడ్డి సన్యాసినాయుడు, ఎంపీటీసీ వర్రి రామునాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఏటుకూరి రాజేష్, యువజన విభాగం మండలాధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, గంతకర్ల సతీష్, జామి బుచ్చిరాజు, గండి ఈశ్వరరావు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సంక్షేమ లబ్ధిని వివరించారు. వంటర్లపాలెం, ముకుందపురం గ్రామాలకు రూ.17 కోట్లు, కె.జె.పురం -1 సచివాలయం పరిధిలో రూ. 20 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, ఎంపీడీవో మీనాకుమారి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు బొద్దాపు భాస్కరరావు, గొల్లవిల్లి రాజేష్, సీనియర్ నాయకులు ఆడారి కన్నారావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు దండి నాగరత్నం, ఉప సర్పంచ్ వెంకటరమణ, నాయకులు జగ్గప్పారావు, అచ్చింనాయుడు పాల్గొన్నారు.


చోడవరం సచివాలయం-1 డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చీడికాడ మండలంలో...

చీడికాడ మండలం ఖండివరంలో పార్టీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు ఆధ్వర్యంలో పార్టీ జెండాను శుక్రవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సుంకర శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం పల్లె నిద్ర చేశారు. మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సూర్యానారాయణ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఎం. సన్నిబాబు, విశాఖ డెయిరీ డైరెక్టరు శీరంరెడ్డి సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు గెంజి స్వాతి బాలాజీ, సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు.

మాకవరపాలెం: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని రాచపల్లిలో నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ఫ్లెక్సీని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, ఇన్‌చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆవిష్కరించారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాజారావు, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, మాజీ సర్పంచ్‌లు పెట్ల భద్రాచలం, దొరబాబు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: ఆర్.శివరాంపురంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి పాల్గొన్నారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, జిల్లా యాదవ సంఘం కార్యదర్శి జోగా కొండబాబు, సర్పంచ్ నమ్మి నీరజ అప్పలరాజు, మాజీ సర్పంచ్ బోయిన నారాయణమూర్తి, నాయకులు అమ్మునాయుడు, వాసు, పల్లా పోలినాయుడు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

రావికమతం: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గర్నికంలో నిర్వహించారు. గ్రామ సచివాలయ పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేశారు. ఇంటింటా తిరిగి ఎంపీపీ రాజు సంక్షేమ లబ్ధిని వివరించారు. పార్టీ మండలాధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ జగన్నాథరావు, జెడ్పీటీసీ తలారి ఆదిమూర్తి, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ్ పాల్గొన్నారు.

దేవరాపల్లి: ఉప సర్పంచ్ కాటిపాం పెదనాయుడు అధ్యక్షతన తెనుగుపూడిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రూ.13 కోట్లు సంక్షేమ లబ్ధి, రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని జెడ్పీటీసీ సత్యం, పార్టీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు వివరించి, వీటికి సంబంధించి బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి రాత్రికి అక్కడ నిద్రపోయారు. ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, మండల యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, ఉగ్రాకుల అప్పారావు, ఎంపీటీసీ పాటెల ఈశ్వరమ్మ, కిల్లాన శ్రీనివాసరావు, దాసరి గోవింద, భీముని పోతురాజు పాల్గొన్నారు.


కె.జె.పురంలో మాట్లాడుతున్న పార్టీ మండలాధ్యక్షుడు రాజారామ్


మాకవరపాలెం: రాచపల్లిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీవద్ద ఎంపీపీ, నేతలు


రావికమతం: డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పైల రాజు


బుచ్చెయ్యపేట: ఆర్. శివరాంపురంలో జెండా వందనంలో పాల్గొన్న నాయకులు

క్లుప్తంగా

వంటర్లపాలెంలో రేషన్ డిపో ప్రారంభం


రేషన్ డిపోను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్

మాడుగుల రూరల్: వంటర్లపాలెంలో నూతన రేషన్ డిపోను వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి, ఎటువంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా రేషన్ అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇక్కడ రేషన్ డిపో డీలరుగా దోని ముత్యమణిని నియమించారు. ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, సర్పంచ్ అల్లాడ నాగేశ్వరరావు, ముకుందపురం సర్పంచ్ కర్రి గణేష్, కె.జె.పురం సర్పంచ్ జామి రమణబాబు, పార్టీ నాయకులు కోట్ని శ్రీరామూర్తి, కాళ్ల రాము, పెంటకోట అప్పారావు, మళ్ల కన్నబాబు, వీఆర్‌పి దోని చినఅప్పారావు, వలంటీర్లు పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు


హెచ్‌ఎంకు కరపత్రం అందజేస్తున్న గ్రంథాలయాధికారి శృతి

మాడుగుల రూరల్: కె.జె.పురం శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 56వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకురాలు వి. శృతి శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా 14న బాలల దినోత్సవం, 15న ధరావత్తు సేకరణ, పుస్తక ప్రదర్శన, 16న పోటీలు, 17, 18 తేదీల్లో వివిధ అంశాలపై చర్చా గోష్టి, విద్యార్థులకు వివిధ పోటీలు, 19న మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా గాంధీ జయంతి నిర్వహిస్తామన్నారు. ఈ నెల 20న ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఈ వారోత్సవాల కరపత్రాలను స్థానిక హైస్కూలు హెచ్‌ఎం వి. దాసుకు అందజేశారు.

జాలంపల్లిలో పశు వైద్య శిబిరం

మాడుగుల: జాలంపల్లిలో శుక్రవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు కింతలి పశువైద్యాధికారి నరేష్ తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు ఆడపెయ్యలకు వేయించాలన్నారు. సర్పంచ్ గణతూరి దారమల్లేశ్వరి, చిన్ని, ఉప సర్పంచ్ బోర లక్ష్మి, చిన్ని పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు

శంకుస్థాపన చేసిన నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి గడగడపకు మన ప్రభుత్వం నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 20వ వార్డు సీతయ్యపాలెంలో సీసీరోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, 19వ వార్డు పాతబైపురెడ్డిపాలెం, కొత్త బైపురెడ్డిపాలెంలో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.20 లక్షలు, బలిఘట్టం రూ.5 లక్షలు, 18వ వార్డు బలిఘట్టం సీసీరోడ్లకు రూ.12 లక్షలు, 17వ వార్డు బలిఘట్టం సీసీ రోడ్డు, డ్రైనేజీలకు రూ.18 లక్షలు మంజూరు చేశామన్నారు. మొత్తం ఈ వార్డుల్లో రూ.60 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, కమిషనర్ పూడి రవిబాబు, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, కౌన్సిలర్లు బయపురెడ్డి చినబాబు, శెట్టి విజయాంభ, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, మాజీ కౌన్సిలర్ గవిరెడ్డి స్వామినాయుడు, బ్రహ్మలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శెట్టి చిన్న, పార్టీ నాయకులు యాదగిరి శేషు, గంటా లలిత, సమ, ధనిమిరెడ్డి ప్రసాద్ డీఈ నారారాయణ, ఏఈ రవి కుమార్ పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధి హామీ పనులు

సామాజిక తనిఖీ ప్రజావేదికలో డ్వామా అడిషినల్ పీడీ రోజారాణి


మాట్లాడుతున్న ఎస్ఆర్పీ సూర్యనారాయణ

కె.కోటపాడు: ఉపాధి నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా పారదర్శకంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్ అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 32 పంచాయతీల్లో ఉపాధి పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో డ్వామా అడిషినల్ పీడీ రోజారాణి పాల్గొన్నారు. మండలంలో ఉపాధి నిధులతో 656 పనులకు రూ.8.12 కోట్లు వేతనదారులకు, పీఆర్ పనులకు సంబంధించిన 94 పనులకు రూ.5.10 కోట్లు, ఆర్ డబ్ల్యుఎస్‌లో మూడు పనులకు రూ.3.27 లక్షలు, సోషల్ ఫారెస్ట్ ద్వారా 11 పనులకు రూ.17.15 లక్షల నిధులకు సంబంధించిన వివరాలను తనిఖీ చేసినట్లు ఎస్ఆర్పీ సూర్యనారాయణ తెలిపారు. ఈ పనులకు సంబంధించి మస్టర్లలో దిద్దుబాట్లు చేసిన మండలంలో ముగ్గురు వీఆర్పీలకు రూ.3 వేల చొప్పున అపరాధ రుసుం విధించారు. వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఏపీవో అప్పలరాజుకు ఏపీడీ ఆదేశించారు. ఈవోపీఆర్డీ ప్రసాద్, అంబుడ్స్ పర్సన్ చిన్నయ్యదొర, మండల ఇంజనీర్ బాలాజీ అప్పారావు, ఏపీవో వసంత్ పాల్గొన్నారు.

మౌలానా ఆజాద్ సేవలు శ్లాఘనీయం


మౌలానా జయంతిలో మాట్లాడుతున్న మాల్యాద్రి

చోడవరం రూరల్: స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్యోద్యమంతోపాటు దేశంలోని మైనారిటీల సంక్షేమానికి చిత్తశుద్ధితో పాటుపడ్డారని వైస్ ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ అన్నారు. ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మౌలానా ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ, జాతీయ విద్యా దినోత్సవాలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మౌలానా సేవలను విద్యార్థులకు వివరించారు. సీనియర్ ఉపన్యాసకులు ఐ.వి.బి.సత్యవతి, తెలుగు డిపార్ట్‌మెంట్ హెడ్ సాహెచ్.జ్యోతి, ఎస్.ఎం.రఫీయుద్దీన్, తదితరులు మౌలానా ఆజాద్ దేశానికి చేసిన సేవలు, ఆయన వ్యక్తిత్వం గురించి తెలిపారు. ఎన్ఎస్ఎస్ పిఓలు డి.మాల్యాద్రి, వి.రత్నభారతి, బి.పిచ్చమ్మ, ఉపాన్యాసకులు వి.అప్పలనాయుడు, జి.వెంకటేష్, సుధీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విభజన హామీలను నెరవేర్చటంలో కేంద్రం విఫలం

నర్సీపట్నం: విభజన హామీలను నెరవేర్చటంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అడిగర్ల రాజు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 15న విజయవాడలో తలపెట్టిన ప్రజా రక్షణ భేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీల్లో ఏ ఒక్క అమలు చేకుండా ద్రోహం చేసిందన్నారు.

ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రామయపట్నం మేజర్ పోర్టు, రాజధాని నిర్మాణం, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయటంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో సాపిరెడ్డి నారాయణమూర్తి, ఈశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

అటవీ అమరవీరులకు ఘన నివాళి


అటవీ అమరవీరులుకు నివాళులర్పిస్తున్న సిబ్బంది

గొలుగొండ: కృష్ణదేవిపేట (ఏఎల్‌పురం) అటవీ శాఖ రేంజ్ కార్యాలయంలో శుక్రవారం అటవీ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. రేంజ్ అధికారి వెంకట్రావు, డిప్యూటీ రేంజ్ అధికారి రాజేష్, గొలుగొండ సెక్షన్ అధికారి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అడవుల రక్షణలో ప్రాణాలు పోగొట్టుకున్న వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. వారి ఆశయాల అనుగుణంగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో రేంజ్ పరిధిలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలకు చదువు తప్పనిసరి

సింగన్నదొరపాలెంలో ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించిన ఎంఈవో


విద్యార్థిని చదివించాలని తల్లిదండ్రులకు సూచిస్తున్న ఎంఈవో ప్రసాద్

కె.కోటపాడు: మండలంలో 5 నుంచి 19 ఏళ్ల వయస్సు కలిగిన బడిఈడు పిల్లలంతా తప్పనిసరిగా చదువుకోవాలని ఎంఈవో డీవీడీ ప్రసాద్ తెలిపారు. సింగన్నదొరపాలెంలో పదో తరగతి తర్వాత ఇంటర్ చదువులు సాగించని ఐదుగురు విద్యార్థుల ఇళ్లకు శుక్రవారం ఆయన వెళ్లారు. చదువు మధ్యలో ఆపొద్దని వారి తల్లిదండ్రులను కోరారు. ఆర్థిక పరిస్థితుల్లో చదువుకోలేని సమయంలో ఓపెన్ టెన్త్, ఇంటర్, డిగ్రీ కోర్సుల్లో చేరాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ నాయుడు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ఎంపీపీ రామధర్మజ

మాడుగుల: బైకు ప్రమాదంలో గాయపడిన సత్యవరానికి చెందిన మాటూరి అప్పారావుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.65 వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వేమవరపు రామధర్మజ బాధితుడికి అందజేశారు. ఈ మేరకు బాధితుడు అప్పారావు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు ఇందుకూరి నాగరాజు, ఒమ్మలి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి బొద్దపు భాస్కరరావు పాల్గొన్నారు.

కాలుష్య రహిత దీపావళి జరుపుకుందాం


తూటిపాలలో దీపావళి వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మాకవరపాలెం: కాలుష్య రహిత దీపావళిని అంతా జరుపుకోవాలని హెచ్‌ఎం కె.రాము కోరారు. తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో కలిసి ముందస్తు దీపావళి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గులు వేసి, ప్రమాదల్లో దీపాలు వెలిగించి వేడుకలను జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దీపావళికి ధ్వని, కాలుష్యం వెదజల్లే టపాసులను వినియోగించకుండా హరిత దీపావళి జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోషి, లోవరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్


టెస్ట్‌లో పాల్గొన్న కేజీబీవీ విద్యార్థినులు

మాకవరపాలెం: చెకుముకి సంబరాల్లో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ శుక్రవారం విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో 400 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆలోచన, వైఖరిని పెంపొందించేందుకు ఈ టెస్ట్ ఎంతో దోహద పడుతుందన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఈ టెస్ట్‌లో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు.


కె.కోటపాడులో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు వేణు

కె.కోటపాడు: చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండలంలోని పలు హైస్కూళ్లలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కె.కోటపాడు,